ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.08.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే మార్గంలో మన దేశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గుజరాత్ లోని భావ్‌నగర్ లో ఈరోజు మూడు రైళ్లను ప్రారంభిస్తారు.
3. తమిళనాడు, కేరళ, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఈశాన్య రాజస్థాన్, ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లలో ఈ రోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది.
4. లండన్ లోని ఒవల్ లో భారత్, ఇంగ్లాండ్ ల మధ్య జరుగుతున్న ఐదవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో 3వ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఒక వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది.

---------------------

**MORN.PM-VARANASI**

భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే మార్గంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో సుమారు 2 వేల 200 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, ప్రారంభించిన తర్వాత ప్రసంగిస్తూ మోదీ... భారత్ తన ఆర్థిక ప్రయోజనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అస్థిర వాతావరణాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. అటువంటి పరిస్థితిలో ప్రపంచ దేశాలు తమ సొంత ప్రయోజనాలపై దృష్టి సారిస్తున్నాయని అన్నారు.

పౌరులకు కొన్ని బాధ్యతలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ తమ దేశాభివృద్ధి కోసం "మేక్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ప్రతిజ్ఞ చేయాలని ప్రధానమంత్రి కోరారు. మన ఇళ్లలోకి ప్రవేశించే ప్రతి కొత్త వస్తువు స్వదేశీ అయి ఉండాలని, ఈ బాధ్యతను ప్రతి భారతీయుడు స్వీకరించాలని అన్నారు. ప్రతి వ్యాపారి స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే అమ్ముతామని ప్రతిజ్ఞ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇది దేశానికి నిజమైన సేవ అవుతుందని అంటూ.. రాబోయే పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రజలను కోరారు.

**SB PM MODI**

**NSD**

------------------------

## GUJ: ASHWINI VAISHNAW

గుజరాత్ లోని భావ్‌నగర్ లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు భావ్‌నగర్-అయోధ్య కాంట్ వీక్లీ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారు. రేవా-పూణే మధ్య, జబల్‌పూర్ - రాయ్‌పూర్ మధ్య మరో రెండు రైళ్లను కూడా మంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, కేంద్ర మంత్రులు మన్సుఖ్ మాండవీయ, నిము బెన్ బమానియా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. APPC కంటైనర్ యార్డ్ ను సందర్శించి భావ్‌నగర్‌లో జరిగే బహిరంగ సభలో అశ్విని వైష్ణవ్ ప్రసంగిస్తారు.

**NSD**

------------------------

## NADDA ORGAN DONATION DAY

ఒకే సంవత్సరంలో దాదాపు 18 వేల 9 వందల అత్యధిక అవయవ దానాలు చేయడం ద్వారా గత ఏడాది మనదేశం ఒక అద్భుతమైన మైలురాయిని సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 15వ అవయవ దాన దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి... 2023లో 3 లక్షల మందికి పైగా పౌరులు జాతీయ అవయవ కణజాల మార్పిడి సంస్థ ద్వారా అవయవ దానం చేస్తామని ప్రతిజ్ఞ

చేశారని అన్నారు. అవయవ మార్పిడిలో భారత్ – ప్రపంచంలో మూడవ స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. అవయవ దానం మానవత్వాన్ని చాటే అత్యంత గొప్ప రీతులలో ఒకటి అని అన్నారు.

**BYTE- NADDA**

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

## MORN. NEET EXAM

NEET PG 2025 పరీక్ష ఈరోజు జరుగుతుంది. దాదాపు 2 లక్షల మంది వైద్య పట్టభద్రులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట 30 గంటల వరకు ఒకే షిఫ్ట్ లో పరీక్షకు హాజరవుతారు. జాతీయ వైద్య శాస్త్ర పరీక్ష బోర్డు - NBEMS నిర్వహించే ఈ పరీక్ష ఇతర పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి కంప్యూటర్ ఆధారిత పరీక్షగా జరుగుతుంది. అభ్యర్థులు ఉదయం 7 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించవచ్చు. అభ్యర్థులు సకాలంలో ప్రాంగణానికి చేరుకోవాలి. అభ్యర్థులు అన్ని తప్పనిసరి పత్రాలను తమతో తీసుకెళ్లాలి.

**NSD**

------------------------

## ADD-GADKARI- INFRA-LED ECONOMY

రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లు అమెరికాలోని రోడ్లతో సమానంగా ఉంటాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి పట్టణంలో నిన్న 27 రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, 5 వేల 233 కోట్ల రూపాయల విలువైన రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అనంతరం ప్రసంగిస్తూ గడ్కరీ... ఈ కొత్త ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌ను - తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడులతో అనుసంధానిస్తాయని అన్నారు. విజయవాడ-హైదరాబాద్ రహదారిని ఆరు లేన్లుగా అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. రెండు గంటల్లో దూరాన్ని అధిగమించడానికి వీలుగా హైదరాబాద్ - విజయవాడ మధ్య ఎక్స్ ప్రెస్‌వే నిర్మిస్తామని అన్నారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించడాన్ని ఆయన అభినందించారు.

**SB NITHIN GADKARI**

**NSD**

------------------------

**IMD-RAINFALL**

తమిళనాడు, కేరళ, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఈశాన్య రాజస్థాన్, ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లలో ఈ రోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే పశ్చిమ బెంగాల్, సిక్కిం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది.

తెలంగాణలో రానున్న 24 గంటల్లో తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షం ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలుల మీ స్థాయిని కూడా వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో తెలియచేసింది.

**NSD**

------------------------

**CRICKET- IND-ENG TEST**

ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఇంగ్లాండ్ ల మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో నిన్న 3వ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఒక వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. అంతకుముందు భారత్ రెండవ ఇన్నింగ్స్ లో 396 పరుగులు చేసి ఆలౌట్ అయింది. యశస్వి జైస్వాల్ 118 పరుగులు, ఆకాష్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అర్ధ సెంచరీలు చేశారు. కాగా భారత్ తొలి ఇన్నింగ్స్ లో 224 పరుగులు చేయగా,

ఇంగ్లాండ్ 247 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ గెలవాలంటే 324 పరుగులు చేయాలి, భారత్ విజయానికి మరో తొమ్మిది వికెట్లు అవసరం. ఐదు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో భారత్ 1-2 తేడాతో వెనుకబడి ఉంది.

**NSD**

------------------------

**INDIA - AIRBUS C-295**

16 ఎయిర్‌బస్ C-295 సైనిక రవాణా విమానాల చివరి బ్యాచ్‌ను స్పెయిన్ దేశం నుంచి భారత్ స్వీకరించింది. స్పెయిన్‌లోని సెవిల్లెలో భారత రాయబారి దినేష్ కె పట్నాయక్, సీనియర్ భారత వైమానిక దళ అధికారులు వీటిని స్వీకరించారు.

**NSD**

------------------------

**CLOSE**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**MK MP-I 03.08.2025**

**MORN.PM-VARANASI**

Prime Minister Narendra Modi has said that India is on the path to becoming the world’s third-largest economy. Therefore, India must remain vigilant about its economic interests. He was addressing the gathering after laying down the foundation stone and inaugurating the development works worth around 2,200 crore rupees in Varanasi, Uttar Pradesh, yesterday. Mr Modi highlighted that the global economy is currently facing multiple uncertainties and an atmosphere of instability. In such a scenario, nations across the world are focusing on their own interests.

The Prime Minister said that citizens also have certain responsibilities. He urged everyone to take a pledge for Swadeshi. He defined Swadeshi as anything made with the sweat and effort of an Indian, calling upon the nation to adopt the mantra of “Vocal for Local.” The Prime Minister urged

citizens to pledge to promote "Make in India" products. Mr Modi said that every new item entering our homes must be Swadeshi, and this responsibility must be embraced by every Indian. The Prime Minister appealed to every trader and shopkeeper to take a vow to sell only Swadeshi products, affirming that this would be true service to the nation. He urged the people to use Swadeshi products in the upcoming festival season and added that this would be a true tribute to Mahatma Gandhi.

**<><><>PIB/mk/0443HRS**

**MK::CR MP-I 03.08.2025**

**ADD-GADKARI- INFRA-LED ECONOMY**

Union Minister for Transport and Highways Nitin Gadkari announced that in the next two years, roads in Andhra Pradesh would be on par with those in America. Addressing a meeting along with Chief Minister N. Chandrababu Naidu after laying the foundation stone for 27 road development projects and dedicating two completed projects worth 5,233 crore rupees, to the nation in Mangalagiri town of Andhra Pradesh yesterday, Mr Gadkari said, the new projects will link Andhra Pradesh more closely with Telangana, Karnataka, Odisha and Tamil Nadu.

The Union Minister announced that the Vijayawada-Hyderabad road would be developed into a six-lane. He said that an expressway would be built between Hyderabad and Vijayawada to make it possible to cover the distance in two hours. He appreciated Andhra Pradesh government's focus on generating green hydrogen and green energy.

Mr Naidu thanked Mr Gadkari saying that under his guidance, everyday 37 km of road is being constructed across the country.

<><><>**HENRY/**

**VIJAYAWADA/MAIL/ 0550HRS**

**MK::CR MP-I 03.08.2025**

**GUJ: ASHWINI VAISHNAW**

Union Railway Minister Ashwini Vaishnaw will flag off the Bhavnagar-Ayodhya Cantt weekly train from Bhavnagar railway station today. He will also virtually inaugurate two other trains; one between Rewa and Pune,

and another between Jabalpur and Raipur.

Gujarat Chief Minister Bhupendra Patel, Madhya Pradesh Chief Minister Mohan Yadav, and Chhattisgarh Chief Minister Vishnu Deo Sai, along with Union Ministers Mansukh Mandaviya and Nimu Ben Bamaniya, will be present on the occasion.

Mr. Vaishnaw, who is on a one-day visit to Gujarat, is also scheduled to visit the APPC container yard and address a public gathering on Vikas Bharat dialogue in Bhavnagar.

**APARNA KHUNT/ AHMEDABAD/ MAIL/ 0525HRS**

**MK MP-II 03.08.2025**

**CRICKET- IND-ENG TEST**

In Cricket, hosts England will resume their second innings against India on day 4 of the fifth and final Test of the Anderson-Tendulkar Trophy at The Oval in London today. The match will begin at 3:30 PM Indian Standard Time. Chasing a target of 374 runs set by India, England were 50 for one at stumps on Day 3 yesterday. Mohammed Siraj took wicket of Zak Crawley in the final ball.

Earlier in the day, India put up a total of 396 in their second innings, led by Yashasvi Jaiswal's 118 and half-centuries by Akash Deep and all-rounders Ravindra Jadeja and Washington Sundar. For England, Josh Tongue claimed a fifer while Gus Atkinson scalped three wickets.

England were bowled out for 247 in their first innings, after India scored 224.

England need 324 runs to win, while India needs another nine wickets for victory.

India are looking to level the series which they are trailing 1-2.<>

**SANYUKTA/NET/0450 HRS**

**SANJIO EP-I 02.08.2025**

**IMD-RAINFALL**

India Meteorological Department IMD has forecast for extremely heavy rainfall over Sub-Himalayan West Bengal, Sikkim, Meghalaya, Arunachal Pradesh tomorrow. Very heavy rainfall is expected in Tamil Nadu, Kerala and Bihar tomorrow. There is forecast for heavy rainfall in

Jharkhand, Madhya Pradesh, Northeastern Rajasthan, Uttarakhand, Eastern Uttar Pradesh tomorrow.

**<><>ANUPAM/2002**

**MK MP-I 03.08.2025**

**MORN. NEET EXAM**

The NEET PG 2025 exam will be held today. Nearly two lakh 50 thosand medical graduates will appear for the test in a single shift from 9 AM to 12:30 PM. The exam, conducted by the National Board of Examinations in Medical Sciences (NBEMS), will be held as a computer-based test for admission to MD/MS and other postgraduate medical courses.

Candidates can enter the exam centre from 7 AM onwards. Entry closes at 8:30 AM. As per the NBEMS, candidates must reach the premises well in time and familiarize themselves with the exact point of the entry to test center.

Candidates must remember to carry all mandatory documents along with them as failure to do so might result in denial of entry into the exam centre. <><><> **NET/cb/0349HRS**